www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 04 | జనవరి | 2025
పేజీలు 8

## పేదల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే..

సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం



2 లో

# ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమన్యాయం



- ఎన్నికల హామీలు నెరవేర్చడమే కాంగ్రెస్ ధ్యేయం
- రామవరం ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కృషి
- జిల్లాలో పర్యాటక అభివృద్ధి
- పాల్వంచ మండలంలో హై లెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమన్యాయం దొరుకుతుందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా ఆయన జిల్లా కేంద్రంలో ఘనం స్వాగతం పలికారు. భారీ పూల మాలను మంత్రితోపాటు ఎంపి, ఎంఎల్ఏకు వేశారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూల మాలవేశారు. తొలూత సుజాతనగర్ మండలంలో రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, కొత్త గూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వీ పాటిల్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలనలో ప్రజలు

మిగతా 2లో..

## వరహావతారంలో రామయ్య



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయం ఆధ్వర్యంలో జరుగుతున్న ముక్కోటి అధ్యనోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు నరసింహా అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పూజలు చేసి పల్లకీలో మిధిలా స్టేడియం వేదిక వద్దకు మేళతాళాల నడుమ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భక్తులు రామనామ స్మరణ చేశారు. నర్సింహా రూపంలో ఉన్న స్వామిని దర్శించుకోవడం వల్ల సకల బాధలు తొలగిపోతాయని భక్తుల అపార నమ్మకం. సాయంత్రం రాజవీధిలో తిరువీధి సేవ నిర్వహించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**- ఒక మావోయిస్టు మృతి - ఐఇడి బాంబు పేలి ముగ్గురు జవాన్లకు గాయాలు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఆ రాష్ట్రంలోని గరియాబాద్ జిల్లాలో శుక్రవారం ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఒడిస్సా సరిహద్దుల్లోని ఇందాగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కందేకార్ గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తరాసపడటంతో ఈ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల అనంతరం సంఘటనా స్థలాని పరిశీలించిన భద్రతా బలగాలకు ఓ మావోయిస్టు మృత దేహం లభ్యమైంది. మరో ప్రక్క తుపాకులు, మందుగుండు సామాగ్రి, విప్లవ సాహిత్యం లభ్యమైంది. అడవిలోనికి జారుకున్న మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు.

**ముగ్గురు జవాన్లకు గాయాలు ...**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో శుక్రవారం మావోయిస్టులు అమర్చిన ఐఇడి బాంబు పేలి ముగ్గురు జవాన్లకు తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది. అడవుల్లో మావోయిస్టుల ఏరివేతకై కూంబింగ్‌కు వెళ్లిన డిఆర్‌జి జవాన్లు గాయాలపాలయ్యారు. భద్రతా బలగాలు గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తోక్డా గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. గాయాలపాలైన జవాన్లను హుటాహుటిన ఆస్పత్రికి తరలించ చికిత్సలు అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆ రాష్ట్రపోలీసులు ప్రకటించారు.

# భూసేకరణను వేగవంతం చేయండి



- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి
- జూలై 15లోగా రిటైనింగ్ వాల్ నిర్మాణం
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మున్నేరుకు ఇరు వైపులా చేపట్ట నున్న రిటైనింగ్ వాల్‌కు సంబంధించి భూసేకరణను రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల సమస్యకు ఏడు నెలల్లో పరిష్కారం లభించబోతుందని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్‌లో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ, భూ ఆక్రమణ తదితర విషయాలకు సంబంధించి కలెక్టరేట్‌లో

మిగతా 2లో..

# ఉచితం సరే..బస్సులేవీ..?



- గ్రామీణ ప్రాంతాలకు నిలిచిన బస్సు సర్వీసులు
- పెరిగిన ప్రయాణికులు.. తగ్గిన బస్సులు
- బస్టాండ్‌లో తప్పని నిరీక్షణ

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం మహిళా ప్రయాణికులకు ఉపయోగపడుతున్న బస్టాండ్‌లో నిరీక్షణ తప్పటం లేదు. ఉచిత ప్రయాణం కల్పించిన ప్రభుత్వం ప్రయాణికుల సంఖ్యకు తగినట్లు బస్సుల సంఖ్య పెంచడం లేదు. ఉచిత ప్రయాణం కావడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా

మిగతా 2లో..

# ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమన్యాయం

**(మొదటిపేజీ తరువాయి)**





ఎన్నో ఇబ్బందులు పెట్టారని, కానీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు ప్రభుత్వ చిత్తశుద్ధితో ఉందన్నారు. అభివృద్ధిలో వెనుకంజలో ఉన్న కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. అనంతరం రామచంద్రా డిగ్రీ కాలేజీలో నిర్వహించిన సావిత్రబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమాని హాజరైన ఆయన ఆమె చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరి 3వ తేదిన ప్రభుత్వం అధికారికంగా జ్యోతిబాపూలే జన్మదినాన్ని నిర్వహించడంతో పాటు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ ంగా ప్రకటించినట్లు తెలిపారు. చదువులకు ప్రభుత్వం పెద్దపీఠ వేస్తోందని,హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని రామవరం ప్రాంతంలో ఎయిల్ పోర్టు ఏర్పాటు కోసం కృషి చేస్తామని, సింగరేణి, ప్రైవేటు భూములను కలుపుకుని రాబోయే ఆరు మాసాల్లో కొత్తగూడెం ఎయిర్ పోర్టు వ్యవహారంలో కదలిక వస్తుందన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు కలెక్టర్ చిత్తశుద్ధితో ఉన్నారని, ముక్కోటి సందర్భంగా గిరిజన సాంప్రదాయ ఏరు (నీరు) పండుగను ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక అనువైన ప్రాంతాలను కలుపుకుని పర్యాటకులను ఆకర్షించే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం పాల్వంచ మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో రూ.1.70కోట్లతో నిర్మించ తలపెట్టిన హై లెవల్ బ్రిడ్జీకి మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బై పాస్ రోడ్డు కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సీతారామపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు రూ.10 కోట్లతో పాండురంగాపురం వంతెన వద్ద మంత్రి పొంగులేటి ఎంఎల్ఏ కూనంనేని తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాహుల్, ఎస్కే సాబీర్ పాషా, నాగ సీతారాములులతో పాటు పలువురు ప్రజాప్రనిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచితం సరే..బస్సులేవీ..?

**(మొదటిపేజీ తరువాయి)**

పెరిగింది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించడంతో బస్సులో కాలు పెట్టేందుకు కూడా స్థానం దొరకడం లేదు. బస్టాండ్లతో పాటు బస్ స్టేజీల వద్ద పెద్ద సంఖ్యలో ప్రయాణికులు వేచి ఉంటున్నారు. ఒక్కోసారి గంటన్నర నుంచి రెండు గంటల పాటు బస్సు లేకపోవడం ఒకవేళ వచ్చినా బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి ఉంటున్నారు. మగ ప్రయాణికులు ఎక్కువగా హైటెక్, డీలక్స్ సర్వీసులలో ప్రయాణం చేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించడం చాలా ఇబ్బందికరంగా మారింది. ప్రయాణికుల పరిస్థితి ఈవిధంగా ఉంటే బస్సులు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతకు ముందు ఉన్న గ్రామీణ బస్సు సర్వీసులను ఆర్టీసి రద్దు చేసింది. ఖమ్మం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా నియోజక వర్గాల్లోని గ్రామాలకు మధిర, ఖమ్మం, సత్తుపల్లి డిపోల నుంచి బస్సులు నడిచేవి. ఇప్పుడు వాటిలో 80 శాతం సర్వీసులను రద్దు చేశారు. దీనితో గ్రామీణ ప్రాంతాల నుండి రావాలంటే ఆటోలను ఆశ్రయించక తప్పని స్థితి. బస్సు ఉచితమే కానీ ఆటో ఖర్చు అధికమవుతుందన్న ఆందోళన గ్రామీణ మహిళా ప్రయాణికుల నుంచి వ్యక్తమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బస్సు సర్వీసులను పెంచాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ప్రయాణికుల సంఖ్యకు తగినట్లుగా సిబ్బంది నియామకాలు చేపట్టాల్సి ఉంది. కిక్కిరిసిన ప్రయాణికులతో డ్యూటీ చేయడం ఆర్టీసి సిబ్బందికి తలకు మించిన భారమైంది. గత ప్రభుత్వం ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ శాసనం చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం మారడం ఆ తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రజా రవాణా ఆరిస్టి పరిధిలోనే ఉండడంతో సిబ్బంది నియామకం చేపట్టవచ్చు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచకపోవడం వల్ల ప్రయాణికుల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఇటు ప్రయాణికుల్లోనూ అటు సిబ్బందిలోనూ అసంతృప్తి రగులుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచి సిబ్బంది నియామకం చేపట్టాలని కోరుతున్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి చర్యలు

**-డబుల్ బెడ్‌రూం ఇండ్లపై మంత్రి పొంగులేటి సమీక్ష**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంక్రాంతి లోపు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలెక్టర్‌తో కలిసి డబుల్‌బెడ్ రూం ఇండ్లపై కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజక వర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లె మడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బతండలో 29, నేలకొండపల్లి మండలం ఆచర్ల గూడెంలో 18 మొత్తం 131 డబుల్ బెడ్‌రూం ఇండ్లు లబ్దిదారుల పంపిణీకి సిద్దంగా ఉన్నాయన్నారు. వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్‌రూం ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధులు నివేదిక తయారు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు రాకపోతే ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్‌లు శ్రీజ, శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజక వర్గ ప్రత్యేకాధికారి రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వకపోవడమే మంచిది..

**-నిబంధనలు పాటిస్తే క్షేమంగా ఇంటికి వెళ్తారు..**
**-నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మైనర్ల కు వాహనాలకు ఇవ్వకపోవటమే మంచిదని నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య సూచించారు. మండలంలోని పైనంపల్లి టోల్ గేట్ వద్ద రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జనవరి 1 నుంచి 31 వరకు రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి లో రోడ్డు భద్రత పై అవేరినెస్ కల్పిస్తే ఏడాది అంతా గుర్తు ఉంటుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి వెళ్లవచ్చునని అన్నారు. ముఖ్యంగా యువకులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్ల కు వాహానాలను ఇవ్వటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. వీలైనంత వరకు మైనర్లు డ్రైవింగ్ చేయకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే మేనేజర్ కిరణ్, ఆదాని మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, టోల్ మేనేజర్ మోహన్ సాయి, పిఆర్ఓ కిరణ్, సాయి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ముఖేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే : బాగం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరతంరం పోరాడేది, వారికి అండగా నిలిచేది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు అన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కొణిజర్లలో సిపిఐ సీనియర్ నాయకులు బోడపోతు లక్ష్మయ్య, కొప్పురావూరి వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిపిఐ చరిత్ర స్పూర్తి నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదప్రజలకు ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్లు, విద్య, వైద్యం కనీస సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు కోసం శక్తివంతమైన పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, కొణిజర్ల గ్రామశాఖ కార్యదర్శి స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, కొమ్మినేని వెంకయ్య, బండారు పుల్లయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, బండారు మల్లిఖార్జున్, నాగేశ్వరరావు, భద్రయ్య పాల్గొన్నారు.

# భూసేకరణను వేగవంతం చేయండి

**(మొదటిపేజీ తరువాయి)**

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ మున్నేరుకు ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్‌ను నిర్మించనున్నామని ఇందుకు సంబంధించిన భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం కాగా 64 ఎకరాలు ప్రభుత్వభూములు ఉన్నాయని మిగిలిన 170 ఎకరాల భూమిని వెంటనే భూ యజమానులతో చర్చించి యుద్ద ప్రాతిపదికన సేకరించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వరద ఇరువైపులా నివసించే ప్రజలను ఇబ్బంది పెట్టరాదని ఆయన తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణ సమయంలో అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని మున్నేరు నీటి ప్రవాహం తదితర విషయాలను పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఖమ్మం అర్బన్‌లోని భూములు ఎంత సేకరించాలి ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై తనకు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. మున్నేరు బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణ వివరాలు ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించిన వివరాలను వీలైనంత త్వరగా అందించాలని ఖమ్మం ఆర్డివోను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎటువంటి అవకతవకలకు తావులేదని పొంగులేటి తెలిపారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సెప్టెంబర్‌లో 3.50 లక్షల క్యూసెక్కుల ప్రవాహం నమోదైందని దీనిని దృష్టిలో ఉంచుకుని 15 మీటర్ల ఎత్తు, ఆరు మీటర్ల వెడల్పుతో రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపి రఘురాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, ఆర్డివో నర్సింహారావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్ఈ హేమలత, పాలేరునియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తొలి మహిళ ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరంకు ఆదర్శమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పేర్కొన్నారు. మండల కేంద్రంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, గుట్టిగుండ్ల విజయ్, గొలుసు పవన్, గుండు మహేష్, కడియాల నరేష్, సాయినవీన్, బాబీ, పృధ్వీ, అయ్యప్ప, నరేందర్, గోపి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు పెద్దపాక వెంకట్, పెద్దపాక వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నూక చిన్న నాగయ్య, గండు సైదులు, పెద్దపాక వంశీ, తదితరులు పాల్గొన్నారు వివిధ చోట్ల పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, కాసాని నాగేశ్వరరావు, ఈదయ్య, వేంకన్న తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో జయంతి వేడుకలను నిర్వహించారు

# బియ్యం దుకాణంలో చోరీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రంలోని కొత్తా రమేష్ అనే బియ్యం వ్యాపారి దుకాణంలో చోరీకి యత్నించారు. ఇరువురు వ్యక్తులు శుక్రవారం దుకాణంలోకి వచ్చి బియ్యం కావాలని అడిగారు. ఈ మేరకు బియ్యంలో ఉన్న రకాలను చూపించేందుకు గదిలో ఉన్న బియ్యం ను తీసుకొచ్చేందుకు పక్క గదిలోకి వెల్లిండు. అంతే పథకం ప్రకారం వచ్చిన దొంగలు కౌంటర్ లో ఉన్న నగదు ను తీసి జేబులో పెట్టుకున్నారు. అదే సమయంలో భవనం పైన ఉన్న యాజమాని సతీమణి సీసీ కెమేరా ను పరిశీలిస్తుండుగా దొంగలు కౌంటర్ లో డబ్బు తీస్తున్న దృశ్యాలను గుర్తించారు. వెంటనే యాజమానికి ఫోన్ చేసి విషయం చెప్పారు. దీంతో రమేష్ బయటకు వచ్చే సరికి ఆటో ఎక్కి పారిపోతున్నారు. వ్యాపారి కేకలు వేయటంతో స్థానికులు ఆటో ను అడ్డుకుని వారిని పట్టుకున్నారు: వారి వద్ద నుంచి కౌంటర్లో తీసిన రూ.7,700 నగదు ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. సీసీ ఫుటేజ్ కారణంగా దొంగలను పట్టుకున్నారు. సీసీ కొటేషని పోలీసులు పరిశీలిస్తున్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

ప్రజాపక్షం/ఖమ్మం : భారతదేశ సామాజిక విప్లవ కారిణి, చదువుల తల్లి, భారతదేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర రావు తెలిపారు. బిసి హక్కుల సాధన సమితి ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈసందర్భంగా తాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ భారతదే శంలో సామాజికంగా దేశాన్ని విడదీసి సూద్రుల పేరుతో చదువుకు దూరంగా ఉంచారు. చదువంటేనే నేరంగా భావించి మనువాదులు శిక్షలు వేశారు. మనువాద శాస్త్రం పేరుతో సమాజాన్ని విడదీసి పనిచే స్తున్న వారిని పని పేరుతో విడదీసి కుల వ్యవస్థలను ఏర్పాటు చేశారు. దానికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే చదువును నేర్చుకుని సమా జంలో ప్రజలందరికీ చదువుల ద్వారానే సామాజిక మార్పులు వస్తా యని భావించి ఉద్యమం చేపట్టారు. మనువాదుల నుండి ఎన్నో కష్టాలు, అవంతరాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని అందరికీ చదువు చెప్పాలని భావించి పాఠశాలను ఏర్పాటు చేసింది. అందుకే ఆమె చదు వులమ్మగా పేరుగాంచింది. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్య క్షురాలు పోటు కళావతి మాట్లాడుతూ మహిళలకు చదువు అవసరం



లేదనే వారికి చెంపపెట్టుగా మనువాదులకు వ్యతిరేకంగా మహిళలంద రికీ చదువు ద్వారానే జీవితాల్లో మార్పులు వస్తాయని సావిత్రిబాయి పూలే భావించింది. ప్రతి ఒక్కరికి చదువుకునే అవకాశం కల్పించింది. ఆమె లక్ష్య సాధనకు మహిళలంతా కృషి చేయాలన్నారు. న్యూఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న విశ్వ విద్యాలయానికి జ్యోతిరావు పూలే పేరుతో నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు రావుల హన్మం తరావు, గాదె లక్ష్మీ నారాయణ, నూనె శశిధర్, తాటి నిర్మల, మంద వెంకటేశ్వర్లు, జ్వాలా నర్సింహారావు, మేకల రవి, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు
## -పోలీసు కమిషనర్ సునీల్‌దత్

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : కోడిపందేలు నిర్వ హిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీ కార్యాలయంలో కోడిపందేలా నిర్వాహణను కట్టడి చేసేందుకు తీసుకోవాలసిన చర్యలపై జిల్లాలోని వివిధ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి పక్కా ప్రణాళికతో స్థావరాలు, నిర్వాహకులపై



నిఘా ఉంచి సమాచారం వచ్చిన వెంటనే దాడులు చేసి కేసులు నమోదు చేసి అరెస్ట్‌లు చేయాలని ఆదేశించారు. కొడిపందేలు, జూదం నిర్వహణ ఎక్కువగా తోటలు, మారుమూల ఖాళీ ప్రదే శాలు, గెస్ట్ హౌస్‌లు జరుగుతుంటుందని వాటిని ఇచ్చే వారు, ప్రోత్సహించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా గుండాట, పేకాట, బెట్టింగ్ శిబిరాలపై దాడులు చేసి జూదరులను అదుపులోకి తీసుకుని శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ఏడాది కొడిపందేలు నిర్వహించిన వారిని, పందెం కొళ్లకు కత్తులు కట్టే వారిని గుర్తించి బైండవ ర్‌లు చేయాలన్నారు. కోడి పందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# చైనీస్ మాంజా అమ్మినా..నిల్వచేసినా కేసులే

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నిషేధిత చైనా మాంజా అమ్మినా, నిల్వచేసి ఉంచినా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. మనుషుల ప్రాణాలకు, పక్షులు, జంతువులకు హాని కలిగించే మాంజా అమ్మకాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. నాన్‌బయో డిగ్రేడబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారుచేసిన మాంజాలను విక్రయిస్తున్న వ్యాపారులను, దుకాణాలను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మాంజా కొనుగోలు చేసిన వారు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనసంచారం లేని ప్రదేశాలు, ప్రహరి, రోలింగ్ ఉన్న భవనాలపై నుంచి గాలిపటాలు ఎగురవేయాలని కోరారు. మనవులు, పక్షులు, జంతువులకు హానికలిగించే చైనా మాంజాను కొనుగోలు చేయవద్దని ప్రజలకు సూచించారు. దీనిపై స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ ఆదేశించారు.

# ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : చతుర్వర్ణ వ్యవస్థ, మానువాద దురాగ తాలను ఎదిరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధు రాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ తెలిపారు. ఖమ్మం యూనివర్సిటీ పిజి కళాశాలలో ఏఐఎస్ఎఫ్ కళాశాల సమితి ఆధ్వ ర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ తాను చదువుకుని సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి రాళ్లు, రప్పలు, పేడ మీదపడుతున్న వాటిని పువ్వుల్లా భావించి లక్ష్య సాధనలో సావిత్రిబాయి పూలే వెనకడుగు వేయలేద న్నారు. పురుషులే కాదు సాటి స్త్రీల సూటిపోటి మాటలను కూడా ఆశీ ర్వచనాలుగా స్వీకరించి ముందుకు సాగిన మహిమన్విత స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీలకు విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చిన సాహస నారి సావిత్రి భాయి పూలే అన్నారు. సామాజిక, సాంస



కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి శివ, గోపి, హరికృష్ణ, నరేష్, సాయి రాకేష్, రోషన్, పల్లవి, అనూష, రమ్య, స్వాతి, పావని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

ప్రజాపక్షం/కొణిజర్ల : భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావి త్రిబాయిపూలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు ఆమె జన్మదినోత్సవాన్ని మహి ళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం కొణిజర్ల సూపర్



జెమ్స్ పాఠశాలనందు మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొణతం ఉమాశంకర్ మాట్లాడుతు భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల విద్యకోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆమె చేసిన కృషి మహిళా లోకానికి ఆదర్శమని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు స్రవంతి, కుమారి, నవ్య, మరియమ్మ, మానస, మౌనిక, సుప్రియ, భూలక్ష్మి, త్రివేణి, నీరజ, రంజానాబీ పాల్గొన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు మండలంలోని తనికెళ్ల, చిన్నగోపతి, లక్ష్మీ పురం తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు తాళ్లపల్లి విజయ, మండల సీనియర్ నాయకురాలు పెదమళ్ల పద్మినితిలకం, తాతా పద్మ, బలమాల సరోజిని, తాతా పద్మ, కురెల్లి సరోజిని, కావూరి నాగమణి, చింతపల్లి నాగమణి, పోరళ్ల శైలజ, పోరళ్ల రాధమ్మ, చింతపల్లి జ్యోతి, వడ్లకుంట నిర్మల, బాణోత్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగాలో మెరిసిన న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

ప్రజాపక్షం/వైరా: కరీంనగర్‌లో గంగోత్రి ఆర్గనైజేషన్ తరపున జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీలో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారు. వీరిని కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్ అభినందించి హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన వారిలో గోల్డ్‌మెడల్ బి.మహేశ్వరి, ఎం.మీనాక్షి, సిల్వర్ మెడల్‌లో సిహెచ్.కౌశిక్, కె.జశ్వంత్, ఎం.ఆరాధ్య, కె.జేసుసలైశ ఉన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ భారతదేశంలో 5000 సంవత్సరాల క్రితం యోగా ఉద్భవించిందని, ఇది శారీరక భంగిమలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానాన్ని మిళితం చేస్తుందని మాట్లాడారు. పార్క్‌లు, కమ్యూనిటీ సెంటర్లు, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలందరూ కలిసియోగ సాధన చేస్తున్నారని, దైనందిన జీవితంలో మనిషి ఎంతో ఒత్తిడికి గురవుతున్నాడని, ఆ ఒత్తిడిని దూరం చేసుకోవాలని అంటే యోగా



సాధన ఒక్కటే మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, యోగా గురువు రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేపూరి సీతయ్యకి సన్మానం

ప్రజాపక్షం/చింతకాని : పార్టీ 100వ సంవత్సరం లోకి అడుగిడిన సంద ర్భంగా 50సంవత్సరా లుగా సీపీఐ పార్టీ సభ్యత్వం కల్గిన నాగిలి గొండ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు వేపూరి సీతయ్య దంపతులను సీపీఐ జాతియసమితి



సభ్యులు భాగం హేమంతరావు శుక్రవారం నాగిలిగొండ గ్రామంలో సన్మానించారు.ఈ సంద ర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ 99 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ చరిత్రలో అనేక పోరాటాలు,ప్రజా ఉద్యమాలు ,త్యాగాలు ఉన్నాయని,కార్మిక,కర్షక,హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు.దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని మతో న్మాద శక్తులు బరితెగించిన వేళ దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందని,బీజేపీతో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందన్నారు.కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో పోరాటాల పురిటి గడ్డగా ఖమ్మం జిల్లా ఖ్యాతిగడించిందన్నారు. జిల్లాలో ప్రతిగ్రామానికి,ప్రతి కుటుంబానికి ఓ ఉద్యమ చరిత్ర ఉందన్నారు. పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ప్రజాపోరా టాలకు పునరంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,ఎర్రబాబు,మండల నాయకులు పదిమల వెంకటనర్సయ్య,షేక్ చిన్న జాన్,అరికొట్ల భాస్కర్,పంది పుల్లయ్య,చాట్ల రమేష్,వేపూరి నర్సయ్య,అద్దంకి ఏలియా,మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలంలోని ముత్తగూడెం, పెద్దతండా గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలు, ప్రైమరీ స్కూల్స్‌లోని 342మంది విద్యా ర్థిని, విద్యార్థులకు గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, బొమ్మలు, స్నాక్స్‌ను శనివారం పంపిణీ చేశారు. వీటిని బిషప్ ఎం జాకబ్ తండ్రి తన స్వహస్తాలతో అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ సిహెచ్ రమేష్‌జాన్, సతీష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయినీలకు సన్మానం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గణేశ్వరంలోని యుపిఎస్ పాఠశాలలో పనిచే స్తున్న ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం చేశారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఉపా ధ్యాయులు, ఖమ్మంజిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అసోసియేట్



అధ్యక్షులు లేడిబోయిన గోపాలరావు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపా ధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ జయంతిగా ప్రకటించడం హర్షనీయమ న్నారు. మహిళా ఉపాధ్యాయులు ప్రాథమిక, అంగన్‌వాడీ విద్యలో ఓపికతో విద్యాభ్యాసం చేయడం అభినందనీయమన్నారు. మహిళా ఉపాధ్యాయులు కె. విజయశ్రీ, మజార్, కౌసల్య, రాధా తదితరులను సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి రాజుపేట మాజీ ఎంపిటిసి భద్ర సహకరించారు. వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రఫీక్, వెంకటేశ్వరరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఖమ్మంరూరల్ మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పొన్నెకల్లు లోని శ్రీచైతన్య ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌రీసెర్చ్ నందు కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో చిత్రపటానికి ఫ్యాకల్టీ పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. అలాగే మంగళగూడెం జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య, సాయిగీతిక, కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద, హెచ్ఓడిలు కృష్ణప్రసాద్, కుమార్, హరిప్రసాద్, చిరంజీవి, పద్మజ, కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థినిలు, మంగళగూడెం పాఠశాల ఉపాధ్యాయులు పి. నాగిరెడ్డి, యాదగిరి, పంజాల ఐలయ్య, డిఎన్‌రెడ్డి, శ్రీనివాసరావు, కుదూస్, అమృత, వర్షిని, జయరాజు, క్రీస్తు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ తొలి చదువుల తల్లి సావిత్రబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, కన్వీనర్ బానోత్ రాములు, పెద్దలు చంద్రప్రకాష్, జడల వెంకటేశ్వర్లు, మేదరి టోనీ, పెద్దలు పొక్కిలి యుగంధర్, పెద్దలు సమ్మయ్య, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సోమందుల నాగరాజు, దానబోయిన సమ్మయ్య, తడికమల్ల నరేష్, శనగ రాంబాబు, బందెల రామారావు, తాజుద్దీన్, గంపల వేణు, పాత్రికేయులు భయ్యా నాగేశ్వరరావు, ఆదర్ల నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ స్వర్ణ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవ ధృవతార, సనాతన సామాజిక వ్యవస్థలపై రుగ్మతలపై మహిళలందరినీ చైతన్యపరిచి హక్కులు సాధించి, యావత్ మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత అయినా సావిత్రి బాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఎస్ఎఫ్ఐ నూతన 2025 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నందు ములకలపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ విద్య హక్కుల కోసం పోరాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పరీక్షలలో మంచి ర్యాంకు సాధించాలనే పట్టుదలతో చదువుకోవాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కాలేజీ నాయకులు సోహెల్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల హక్కుల పోరాటాలలో విద్యార్థులకు అందుబాటులో ఉండే విద్యార్థి ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈకార్యక్రమంలో స్రమీన్, పవన్, రాజేశ్వరి, ఇందు, కల్పన, సమీరా, కొండ చరణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మహి ళా సాధికారత సంస్థ, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తాద్వార్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనవరి 3న సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయం మేరకు సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డేగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల మహిళా ఉపాధ్యాయులు, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిబద్ధతగల కమ్యూనిస్టు చాట్ల ఏసు

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం**



**ప్రజాపక్షం/చింతకాని :** సీపీఐ సీనియర్ నాయకులు నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల ఏసు నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. ఏసు ప్రథమ వర్ధంతి సభ శుక్రవారం నాగిలిగొండ గ్రామంలో జరిగింతి. ఈ సభకు భాగం హేమంతరావు హాజరై ఏసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఏసు బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి ఏసుపాత్ర ఎనలేనిదన్నారు.పార్టీబలోపేతం కోసం జరిగిన ఉద్యమాల్లో జైలు జీవితం గడిపిన చరిత్ర ఏసు దన్నారు.నాగిలిగొండ అభివృద్ధిలో ఏసు పాత్ర ఎనలేనిదన్నారు. ఏసు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఏసు ఆశయసాధనకోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,ఎర్రబాబు,మండల నాయకులు పదిమల వెంకటనర్సయ్య,షేక్ చిన్న జాన్,అరికొట్ల భాస్కర్,పంది పుల్లయ్య,చాట్ల రమేష్,వేపూరి నర్సయ్య,అద్దంకి ఏలియా,మాజీ సర్పంచ్ చాట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే..!



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కొత్త సంవత్సరంలో మొదటి ఎన్నికలు, రాజకీయ పార్టీలకు మొదటి పరీక్ష పంచాయతీ ఎన్నికలే కానున్నాయి. ఇప్పటికే అధికారులు అన్ని పనులు దాదాపు పూర్తి చేశారు. సర్పంచ్ లకు 30 గుర్తులు, వార్డులకు 20 గుర్తులను కూడ ఎంపిక చేశారు. ఇక వాటి ముద్రణ కు అధికారులు సన్నదం అవుతున్నారు. జిల్లా లోని పాలేరు , మధిర, వైరా,ఖమ్మం, సత్తుపల్లి నియోజకవర్గాలలో మొత్తం 589 గ్రామ పంచాయతీలు, 5398 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఎన్నికల కోసం నోడల్ అధికారుల ను కూడ నియమించారు. మరో వైపు ఆయా పార్టీలు సైతం పంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభించారు.

**నూతన సంవత్సర వేడుకల నుంచే...**

ఖమ్మం జిల్లాలో ప్రతీ గ్రామపంచాయతీలలో ఆయా పార్టీల నాయకులు తానే సర్పంచి అభ్యర్థిని అనే విధంగా వేడుకలు నిర్వహించారు. తనకే పెద్ధ నాయకులు ఆశీస్సులు ఉన్నాయని...తానే సర్పంచ్ అని చెప్పకుంటూ...కింద స్తాయి వారితో రహస్య సమావేశాలు..విందులను ఏర్పాటు చేసుకున్నారు. ప్లెక్సీలు, వాట్సాప్, సోషల్ మీడియాలలో ఆయా పార్టీల నాయకులు ఫోటోలతో హల్‌చల్ చేశారు. కొన్ని చోట్ల నూతన సంవత్సర వేడుకలకు భారీ ఎత్తున ఖర్చు చేసి వేడుకలు నిర్వహించారు. ఖమ్మం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలలో అధికార పార్టీలోనే సర్పంచ్ కు భారీగా పోటీ లో ఉన్నారు. నియోజకవర్గ స్థాయి నాయకులు మరి ఎవరిని ఎంపిక చేస్తారో తెలియదు కానీ....పోటీ మాత్రం తీవ్రంగా ఉంది. దీంతో గ్రామాలలో గందరగోళంగా మారింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ కోసం కష్టపడిన వారికే అవకాశాలు ఇస్తామని ప్రకటించారు. కానీ అది క్షేత్ర స్థాయిలో సాధ్యమవుతుందా అనే సందేహాలు అనుమానం వ్యక్తం అవుతున్నాయి. కానీ చాలా చోట్ల పార్టీలు మారి వచ్చిన నాయకులకు ఆర్థిక, అంగబలం ఉండటంతో వారి పేర్లే జాబితాలో మెదటి వరసలో నిలిచే పరిస్తితులు కనిపిస్తున్నాయి.

**ఎవరు గెలిచినా మనోడో...**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. మరో నాలుగు ఏళ్ల పాటు అధికారంలో ఉంటారు. ఆయా గ్రామాల పరిస్థితి ని బట్టి పోటీ అధికంగా ఉన్న చోట నిర్ణయం వారికే వదిలేసి ఎవరూ గెలిచినా వారు తమ పార్టీ అని చెప్పుకునే పరిస్థితి ఉంది. ఇతర పార్టీల నుంచి గెలిచినా అధికార పార్టీలోకి మారటం ఇటీవల కాలంలో మామూలైంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన మున్సిపల్ చైర్మన్, కార్పోరేటర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఇలా అనేక మంది బీఆర్ఎస్ లో చేరిన సంగతి తెలిసిందే. వారిలో కొందరు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. పోటీ గట్టిగా ఉండి చర్చల వల్ల ఎవ్వరూ తగ్గని గ్రామాలలో వారిని పోటీ పడనిచ్చి గెలిచిన అభ్యర్థిని పార్టీ అభ్యర్థి అని ప్రకటించాలన్న ప్రతిపాధనలు కూడ కొన్ని గ్రామాలలో నుంచి నాయకులే నియోజకవర్గ స్తాయి నాయకులకు చెబుతున్న పరిస్థితులు ఉన్నాయి. మొత్తం మీద ఖమ్మం జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలకు మొదటి పరీక్ష లో ఎలా విజయం సాధించాలా అనే తర్జన భర్జన పడుతున్నారు. ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే మరి...

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సమాజంలో అనాదిగా వస్తున్న దురాచారాలను ఎండగడుతూ బావిభారత మహిళలకు అక్షర జ్ఞానం నేర్పిన సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శమని ఆమె ఆశయసాధనకు ప్రతి మహిళ కృషిచేయాలని పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కాకతీయ యూనివర్శిటి పిజి కళాశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనాటి సమాజంలో అణగారిన జాతులు, వెనుకబడిన వర్గాల బాలికలకు విద్యనందించేందుకు ఆమె తన భర్త మహాత్మాజ్యోతిరావు పూలే సహాయంతో దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించి వారికి విద్యాబుద్దులు నేర్పిన తొలి మహిళ ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచారన్నారు. అక్షరం యొక్క ఆవశ్యకతను తలుసుకును గుర్తించి మహిళల చదువుకు పూనాదులు వేసిన మహిళ అని కొనియాడారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్‌నాయక్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తీసుకున్న ఈ నిర్ణయం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయంగా కొనియాడారు. దీనిని అన్ని వర్గాల ప్రజలు స్వాగతించాల్సిన గొప్ప పరిణామంగా తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ స్వార్థం కోసం మాత్రమే పనిచేసిందని, ఇలాంటి మంచి ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ బిసి, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్న విషయం మరోమారు నిరూపితం అయ్యిందన్నారు. ఇంతటి గౌరవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, మహిల టీచర్లు సావితిభాయి జయంతిని, మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ఘనంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.

# పేదలకు వరం బత్తినేని వైద్యసేవలు



**-అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం వైద్యక్యాంపులు**
**-ప్రతి నెల మొదటి అదివారం బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు**
**-విజయవంతంగా 51 క్యాంపులు**

**ప్రజాపక్షం/బోనకల్:** మండల కేంద్రంలోని గత నాలుగన్నరేళ్లుగా అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రతి నెల మొదటి అదివారం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు పేదలకు వరంగా మారింది. మండల కేంద్రంలో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, నీరజ దంపతులు తమ వంతుగా తమ జన్మనిచ్చిన ప్రాంతానికి రుణం తీర్చుకుంటున్నారు. గతంలో మండలంలో బిపి, షుగర్, కంటి సమస్యలతో బాధపడేవారూ సుదూర ప్రాంతాలకు, పట్టణాలకు వెళ్లి వేలరూపాయలు ఖర్చు చేసుకునేవారు. ప్రత్యేక క్యాంపును మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ విజయవంతంగా నిర్వహిస్తుండడంతో బిపి, షుగర్, కంటి సమస్యలతో బాధపడేవారికి ఈ క్యాంపు ఎంతో ఆసరా ఉంది. ఇప్పటికీ ఈ క్యాంపు 51వ బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు పూర్తి చేసుకొని 52వ క్యాంపులో అడుగు పెడుతుంది. దీంతో ఆయా గ్రామాలలో జనరల్ క్యాంపులు నిర్వహించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని ట్రస్ట్ సభ్యులు, క్యాంపు నిర్వాహకులు కోరుతున్నారు. దీంతో పాటు అత్యవసర సమయంలో నామమాత్రపు ఖర్చుతో సుదూర ప్రాంతాలకు, ఖమ్మం పట్టణానికి చేర్చడానికి బత్తినేని అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి ప్రాణదాత నిలిచారు. మండల ప్రజలు బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**-మండల ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగించుకోవాలి : ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు టి పవన్‌కుమార్.**




బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే ప్రత్యేక బిపి, షుగర్, కంటి క్యాంపులను మండల ప్రజలు సద్వినియోగించుకోవాలి. దీంతో పాటు క్యాంపులో థైరాయిడ్, కిడ్నీ, లివర్, నరాల బలహీనత, తల నొప్పి, రక్తహీనత తదితర దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం అందిస్తున్నాము. క్యాంపులో బిపి, షుగర్ పరీక్షలతో పాటు క్రియాటిన్, హిమోగ్లోబిన్ ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నాం. అనేక నెలలుగా ప్రత్యేక క్యాంపులలో అనేక సమస్యలతో బాధపడేవారికి వైద్య సేవలు అందించాను. బిపి, షుగర్ సమస్యలు ఉన్నవారు అప్రమత్తంగా ఉండి ప్రతినెల పరీక్షలు చేయించుకోని, వైద్యులను సంప్రందిచాలి.

# ఆదర్శ విప్లవమూర్తి సావిత్రిబాయి పూలే



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి భాయి పూలే ఆదర్శ విప్లవమూర్తి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు తెలిపారు. ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో పూలే జయంతి సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆడ పిల్లలకు విద్య నేర్పిన మహనీయురాలన్నారు. మహిళలు విద్య నేర్చుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని సావిత్రిభాయి పూలే నమ్మి మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు విశేష కృషి చేశారన్నారు. కులం, మతం కూడు పెట్టదని ప్రజా చైతన్యమే మార్పుకు దోహదపడుతుందని నమ్మిన పూలే సామాజిక చైతన్యానికి కృషి చేశారన్నారు. కుల వ్యతిరేక ఉద్యమాలలో పూలే పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, సీనియర్ బిసి నాయకులు చిదిరాల వెంకటేశ్వర్లు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రావణ్, నంబూరి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శం : టికె. ప్రసన్నన్



**ప్రజాపక్షం/ తల్లాడ :** సావిత్రిభాయిపూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని యువతకు స్ఫూర్తిదాయకమని తల్లాడ యూనివర్సల్ స్కూల్ కరస్పాండెంట్ టికే.ప్రసన్నన్ అన్నారు. శుక్రవారం తల్లాడ లోని యూనివర్సల్ విద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సావిత్రిభాయిపూలే జయంతి కార్యక్రమాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అనంతరం టికే.ప్రసన్నన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిభాయి పూలే జయంతిని మహిళా దినోత్సవంగా ప్రకటించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1831లో మహారాష్ట్రలో జన్మించిన సావిత్రిభాయిపూలే మహాత్మాజ్యోతిబాపూలేతో వివాహం అనంతరం భర్త తోడ్పాటుతో చదువు నేర్చుకుని మూఢాచారాలకు వ్యతిరేకంగా, బాలికల విద్య నేర్పడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సోఫియా, యాకుబ్, మోహన్, అరుణ, మనీషా, కుమారి, ఝాన్సీ, భద్రకాళి, కృష్ణవేణి, రోహిణి, నాగేశ్వరరావు, సమత, లావణ్య, సిరి, రమ్య, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలోని మారుమూల గ్రామమైన మనుబోతులగూడెం గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములను సిపియం జిల్లా కమిటీ బృందం శుక్రవారం పరిశీలించారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు అన్ని పరిశీలించిన సిపియం బృందం అక్కడే ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు పోడు సాగు చేస్తున్న వారందరికీ పోడు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతంలో పోడు సాగుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం, సిపియం నాయకులు కారం పుల్లయ్య, గద్దల శ్రీనివాస్, రేపాకుల శ్రీనివాస్, మడివి రమేష్, సంభాశివరావు, కోడిశాల రాములు, బొల్లం రాజు, పాయం నర్సింహరావు, సంభాషవరావు, అశోక్‌రెడ్డి, దండి రాములు, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక పట్టణంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831వ సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించారని, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి సారిగా బ్రాహ్మణీయ కులతత్వం సంస్కృతి మత వ్యవస్థలపై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావుపూలే ఆయన భార్య సావిత్రి పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే, పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలె అని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, పినపాక నియోజకవర్గం ఇంచార్జి నిదానపల్లి బాలకృష్ణ, బూర్గంపాడు మండల అధ్యక్షులు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, ప్రధాన కార్యదర్శి మేకల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బెల్లకొండ వాసుదేవరావు, విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయిరాం, కార్యదర్శి గోపి, బీసీ నాయకులు ఆరె సతీష్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కోట్లాది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాల పోలవరం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో విద్యార్థులకు సావిత్రి బాయి పూలే ప్రాముఖ్యతను వివరించారు. ఆమె ఆదర్శాలను, మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిని స్మరిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోరంపల్లిబంజర్ పాఠవాల మహిళా ఉపాధ్యాయులైన లీలా, ఉమా, పద్మావతి, గాయత్రీ, శైలజా, లక్ష్మీ తో పాటు శిరీషని ఘనంగా సన్మానించారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులు జ్యోతిబాపూలే లాగా వేషధారణలో చక్కటి నృత్యంతో ఆమె జీవిత చరిత్రను వివరించారు.

## ములకలపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జారే



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు. ముందుగా ములకలపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన 12,9500 విలువైన 36 చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. అదే విధంగా పూసుగూడెం గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ పెద్దలు స్థానికుల సహకారంతో నిర్వహిస్తున్న ఉమ్మడి పూసుగూడెం గ్రామ పంచాయితీ స్థాయి వాలీబాల్ టోర్నమెంటును హాజరై, ప్రారంభించారు.

**గిరిజన గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా...**

సీతారాంపురం పంచాయితీ ధర్మన్న నగర్ గిరిజన గ్రామస్తులు ఎమ్మెల్యేని కలిసి మంచినీరు విద్యుత్ అంతర్గత రహదారులు మరికొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే మీ గ్రామానికి వచ్చి గ్రామానికి కావాలసిన మౌలిక వసతులు కల్పించి గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మండల అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/దమ్మపేట:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక మ్యాథ్స్ డైరెక్టర్ మురళి, హారిక స్పెషల్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ఎం శారద మాట్లాడుతూ మహిళ అభ్యుదయ కోసం అహర్నిశలు శ్రమించి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన మహిళ సావిత్రిబాయి పూలే అని, మొట్టమొదట బాలికల పాఠశాల స్థాపించిన మహిళ అని భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నాగమణి, టీచర్స్ రత్నం, రామకృష్ణ, కృష్ణకుమారి, రాధా, బాయ్ శేషమ్మ, తిరుపతమ్మ, సునంద, పిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం ప్రారంభం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గూడు లేని పేదలకు గూడు కల్పించాలని గత కొన్ని నెలలుగా వేంసూరులో సాగుతున్న పోరాటం అధికారులు స్పందించక పోవడంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి పేదలు గుడిసెలు వేయటానికి సన్నద్ధమై పోరాటం ప్రారంభించారు. పేదలు ప్రారంభించిన పోరాటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మహిళా సమాఖ్య నియోజకవర్గ కన్వీనర్ ఎస్.కె.రంజాన్ బి, వేంసూరు శాఖా కార్యదర్శి ఎస్.కె .లాల్ మహమ్మద్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం దున్నేవాడికే భూమి కావాలని పేదోడికి కనీసం తలదాచుకోవడానికి గుడిసె కావాలని, సిపిఐ ఒంటరిగా పోరాటాన్ని కొనసాగిస్తుందని, 100 సంవత్సరాల సిపిఐ పార్టీ నిర్వహించి అనేక పోరాటాల ఫలితంగా

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

దేశంలో రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూములు పేదలకు ఇవ్వడం జరిగిందని, లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఆనాడు అమరవీరుల స్ఫూర్తితో నేడు వేంసూరు మండల కేంద్రంలో పేదల కోసం సిపిఐ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూపోరాటాన్ని ప్రారంభించడం జరిగిందని,పేదలకు భూములు దక్కే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీ నేడు పేదలకు భూముల కోసం అనేక రోజులుగా అధికారులు చుట్టూ తిరిగి వేసారి పోయిందని, చేసేది లేక సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి గుడిసెలు వేసుకోవడం జరుగుతుందని, పేదలు ఐక్యంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భూమి సాధించుకునే వరకు పోరాడాలని అందుకు పేదలందరు సిద్ధంగా ఉండాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాగసిరి వెంకటేశ్వరరావు, వెంకటమ్మ, సుబ్బారావు, ఏ ఐ వై ఎఫ్ నాయకులు ఎస్ కె.హమీద్, అజయ్, రమేష్, సుభద్రా, లక్ష్మి, సలీమా, మీరావలి, ఆయేషా, వెంకటేశ్వరమ్మ, చెన్నారావు, అంజమ్మ, సత్యవాణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ మట్టా జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రజా నాయకుడు, పేదల పెన్నిధి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన వేడుకలకు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా హజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఫుట్ పాత్, చిన్న వ్యాపారస్తులకు ఛార్జింగ్ బ్యాటరీ లైట్లు, దివ్యంగులకు ట్రై సైకిళ్ళు, తోపుడు బండ్లు, గొడుగులు, బీరువాలు అందజేశారు. జన్మదినం సందర్భంగా గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మట్టా దంపతులు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో వేలాది మందిగా కాంగ్రెస్ శ్రేణులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, మట్టా అభిమానులు హజరై దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసారు. డాక్టర్ మట్టా అనంతరం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, ఆర్యవైశ్య సంఘం మండలం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మనేని ప్రసాద్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు శ్రీధర్, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, విరివాడ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** నేటి సమాజంలో జరుగుతున్న అవినీతి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక సేవలు వెలకట్టలేనివని ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాపక్షం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికల్లో ప్రచురిస్తున్న వార్తలతో సమాజానికి కొంతైనా మేలు కలిగే విధంగా, ప్రజలను చైతన్యవంతంగా చేసే విధంగా ఉండాలన్నారు. వాస్తవాలతో కూడిన వార్తలను ప్రజలకు అందించాలన్నారు. మండలంలోని వార్తలను అతివేగంగా సేకరించి నిజాన్ని నిర్భయంగా రాస్తున్న ప్రజాపక్షం వార్త పత్రికను, పాత్రికేయుడు వుయ్యూరు శ్రీనివాసరావును అభిందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు




బొబ్బ కృష్ణప్రసాద్, కార్యదర్శి లక్కిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వీరమాచినేని వెంకటకృష్ణారావు, కిరణ్, కాకుమాను లీలా కృష్ణ, చిప్పవరపు శ్రీనివాసరావు, ప్రభాకర్‌రావు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం:** చదవుల తల్లి సావిత్రిభాయిపూలే జయంతిని ఎర్రుపాలెం మండలంలో వివిధ పాఠశాలల్లో టిఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు,. ఈ సందర్భంగా ఆ సంఘం ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షురాలు రత్నమ్మ, మహిళా కన్వీనర్ ఎస్.వెంకమ్మ, భీమవరం హెచ్‌ఎం జ్యోతి, మహిళా కార్యదర్శి సిహెచ్.శివ పార్వతి మాట్లాడుతూ సావిత్రిభాయి జయంతిని మహిళా దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రటించటం ఎంతో అభినందనీయమని, మహిళా అభివృద్ధికి సావిత్రిభాయిపూలే చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



**ప్రజాపక్షం/సుజాతనగర్:** మండలంలోని వేపలగడ్డ గ్రామం సమీపంలో రోడ్లు భవనాలు శాఖ హై లెవెల్ వంతెన వద్ద సుమారు రెండు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కూనంనేని సాంబశివరావు, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ప్రారంభించారు. ప్రారంభానికి వచ్చిన ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ జీతిష్ వి. పటేల్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం ఆర్థిక సమస్యలు ఉన్న అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతురావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం




**ప్రజాపక్షం/పెనుబల్లి:** ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారిద్దాం అని ఎంవిఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెనుబల్లి మండ లం ముత్తగూడెం గ్రామం వద్ద ఉన్న తెలంగాణ సరిహద్దు ఆర్ టిఏ చెక్‌పోస్ట్‌లో శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించి క్షేమంగా ఇల్లు చేరాలని మీ కోసం ఒక కుటుంభం ఎదురుచూస్తుందని గుర్తుంచుకోవాలని అన్నారు. మీరు జాగ్రత్తగా ఉంటే ఎదుటి వారి ప్రాణం కూడా క్షేమంగా ఉంటుందని డ్రైవర్లకు సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణం చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెకపోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు

### -గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్



**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పొంగులేటికి శాలువ కప్పి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్‌కు పూర్తి సహాయ సహకరాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జాని పాషా, కోశాధికారి ఎం. నవీన్ , కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, డి. దిలీప్‌కుమార్, రమేష్‌బాబు, వెంపటి వెంకటేశ్వర్లు, ఎస్‌కె ఖాజామియా, నాగమల్లేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తల్లాడ మండల పంపు ఆపరేటర్ల యూనియన్ ఎన్నిక





**ప్రజాపక్షం తల్లాడ :** తల్లాడ మండల పంపు ఆపరేటర్ల సంఘం సమావేశం బాణోత్ నరేష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం మండల పంపు ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి అమర్లపూడి భవాని పాల్గొని ఆపరేటర్ల సమస్యలను స్థానిక ఎంపిడిఓ అధికారికి లిఖిత పూర్వకంగా వివరించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపిడిఓ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పంపు ఆపరేటర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కారయదర్శిగా అమర్లపూడి భవాని, మండలఅధ్యక్షునిగా బాణోత్ నరేష్, మండల ఉపాధ్యక్షులుగా తేళ్లపుట్ట వెంకటేశ్వరరావు, కోశాధికారిగా మాగంటి లాజరు, సలహాదారునిగా కిన్నెర చిట్టయ్య, సోషల్‌మీడియా ఆర్గనైజర్‌గా ఎన్.ప్రసన్నకుమార్‌ను నియమించారు.

## మణుగూరు శివాలయం చైర్మన్‌గా బాబు

### ఈ నెల 16న ప్రమాణస్వీకారం...?



**ప్రజాపక్షం/మణుగూరు రూరల్:** మణుగూరు లోని స్వయంభు శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గా కూచిపూడి బాబు ను నియమించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివాలయం నూతన కమిటీని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇందులో చైర్మన్ గా వెంకటేశ్వరావు (కూచిపూడి బాబు) మాజీ చైర్మన్ పరస సత్యనారాయణ, తోటకూరి గోపయ్య, ఆముదాల శ్యామల, కొంచెపు పద్మ, ఇర్పా నాగమణి, పొడుతూరి రవికుమార్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల 16న నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/పాల్వంచ:** కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాల్వంచలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని ప్రభాత్నగర్(రెడ్డిగూడెం), పాండురంగాపురం గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన పొంగులేటి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావులను స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎల్డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాపా శ్రీను, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు, దొప్పలపూడి సురేష్ బాబు, కాపర్తి వెంకటాచారి, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్రెడ్డి, సాదం రామకృష్ణ, కందుకూరి రాము, దారా చిరంజీవి, డిష్ నాగేశ్వరరావు, ఎస్కే చాందా పాషా, పులి సత్యనారాయణ, నల్లమల్ల సత్యం, ఉండేటి శాంతివర్ధన్, జాలే కరుణాకర్రెడ్డి, సామా వెంకట్రెడ్డి, భూక్యా గిరి ప్రసాద్, హెచ్ మధు, నాగిరెడ్డి, బోసెట్టి సాంబయ్య, సామా జనార్ధన్రెడ్డి, భద్రారెడ్డి, పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకున్న ప్రభుత్వాలకు ప్రజలే బుద్ధి చెప్పారు

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్లీనరీలో టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం**




**ప్రజాపక్షం/పాల్వంచ:** రాష్ట్రంలో భ్రష్టు పట్టిన రాజకీయాల స్థానంలో సమూల మార్పు రావాలని అలాంటి లక్ష్యాన్ని సాధించేందుకే టీజేఎస్ పార్టీ ఆవిర్భావించింది తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం నాడు పాల్వంచలోనీ కొమరం భీమ్ కార్యాలయ ప్రాంగణంలో టీజేఎస్ జిల్లా ప్లీనరీ సమావేశం జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకొని ప్రజల్ని ఆందోళనలకు దూరంగా ఉంచుతూ, తప్పుడు కేసులు పెడుతూ, నియంతృత్వాన్ని తెచ్చిన ప్రభుత్వాలను ప్రజలు ఓడించారని అన్నారు. నేడు అలాంటి ప్రభుత్వం స్థానంలోనే ప్రజాస్వామ్యం పద్ధతుల్లో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిందన్నారు. సభలో జిల్లా కార్యదర్శి శంకరరావు, రాష్ట్ర కార్యదర్శి, నాయకులు రామనాథం, సిద్దులు, నబి, వన్నారం శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్లో అనంతోగు నందు జరిగిన సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశమునకు ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి కొమరం శాంతారావు మాట్లాడుతూ బాలిక విద్య కోసం జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆధునిక భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అన్నారు. ఉపాధ్యాయులుగా మనం ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మర్కోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి బాబులాల్, ఏపిఎస్ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కొమరం లాలయ్య, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్, ఉపాధ్యాయులు భిక్షమయ్య, లక్ష్మీ నారాయణ, మమతా రాణి, నాగమణి, సాంబశివరావు, మోహన్బాబు, కృష్ణ, రాంబాయి, పద్మబాయి, అనూష జ్యోతి, రాంబాబు, లీలావతి, లక్ష్మీ , సమ్మక్క, భద్రమ్మ, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం : ఎస్ఐ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని ఎస్ఐ ఈ రాజేష్ అన్నారు.శుక్రవారం సారపాక పల్లె ప్రకృతి వనం వద్ద ఆయన తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు దగ్గరలో ఉన్న మీ సేవలో లేదా ఆన్లైన్లో చెల్లించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, మద్యం సేవించి వామనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. మీ కోసం ఎదురు చూసే కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను జాగ్రత్తగా నడపాలని కోరారు. ముఖ్యంగా యువ వాహనాలు అతివేంగా నడపడం వల్ల ఇటీవల కాలంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని యువత బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. యువత తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహన వేగాన్ని తగ్గించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మీ పయనం ఉండాలని యువతకు సూచించారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. వాహనాలు నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అదే విధంగా ద్విచక్ర వాహనాలకు ధృవీకరణ పత్రాలను తప్పని సరిగా ఉండాలని తెలిపారు. వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపక్షం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వార్తల రూపంలో వాస్తవ కథనాలను రాస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ప్రజాపక్షం దినపత్రిక సమాజంలో ఎంతో ఆదరణ పొందుతుంది. గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజాపక్షం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ తాహసిల్దార్ పి.వి. రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎస్ఐ కూచిపూడి జగదీష్, ప్రజాపక్షం రిపోర్టర్ మేకల నాగరాజు తో కలిసి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. నవ చైతన్య విజ్ఞాన సమితి (ప్రజాపక్షం) యాజమాన్యం సూచనల మేరకు తిరుమలాయపాలెం మండల ప్రజాపక్షం రిపోర్టర్ మేకల నాగరాజు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపక్షం క్యాలెండర్ను అందించారు. అనంతరం మండలంలోని తిరుమలాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి సుజాతకి కొక్కిరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి భవ్యకి ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మాధవికి క్యాలెండర్ అందించి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రజాపక్షం దినపత్రికకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని మిగతా గ్రామపంచాయతీ కార్యదర్శులకు శనివారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజలకు,అధికారులకు పాత్రికేయులే కీలక వారధి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ప్రజలకు, అధికారులకు పాత్రియేలకు ప్రత్యేక వారధులని ఎస్సై రఫి అన్నారు. స్తానిక పోలీస్స్టేషన్లో ఎస్సై రఫి తన సిబ్బందితో కలిసి ప్రజాపక్షం క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో తమదైన శైలిలోప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పత్రికల్లో ప్రచురించి ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. పాత్రికేయులు ప్రతి నిత్యం ప్రజలు,అ ధికారులు, రాజకీయ నాయకులకు అందుబాటులో ఉండి మంచి వారర్తలతో ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనందరావు, పోలీస్ సిబ్బంది రమేష్, సీతారామరాజు, శంకర్, రాజా, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లుకు సిపిఐ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన ఏనుగు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి యంగల ఆనందరావు, శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణలు పరామర్శించి, సిపిఐ నాయకులు ఏనుగు గాంధీ సహకారంతో మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిపిఐ కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ఎంతటి కష్టమొచ్చిన అధైర్యపడవద్దని, రానున్న రోజుల్లో వైద్యసహాయం అందిస్తుందని వెంకటేశ్వర్లుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏనుగు వేణు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 9న డిమాండ్ డే జరపండి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ప్రజలు, రైతులు, కూలీలు, సామాన్యులు ఎదుర్కొంటున్న డిమాండ్లను ప్రచారంలోకి తీసుకురావడం కోసం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 9న నిర్వహిస్తున్న ఆల్ ఇండియా డిమాండ్ డే లో వివిధ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ కోరారు. మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో డిమాండ్ డే గోడపత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారాం, సర్దార్, చందు, నోకియా, మునియా, నేల, సుజాత, శాంతి, సరోజ, పార్వతి, జమాల్, జగదీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం అశ్వారావుపేట :** సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిసి ఐక్య వేదిక, మున్నూరుకాపు, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న సావిత్రిభాయిపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సావిత్రిభాయి పూలే మహిళాభ్యున్నతికి చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్ష,, కార్యదర్శులు కురిశెట్టి నాగబాబునాయడు, కట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ప్రకాశ్, హెచ్ఎం.సంగీత, పి.హరిత, అంకోలు వెంకటేశ్వరరావు, శ్రీరాములు, త్రినాధ్, తేడపల్లి రవి, పసుపులేటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైరా వాసి గారపాటి పవన్కు డాక్టర్



**ప్రజాపక్షం/వైరా:** వైరాకి చెందిన గారపాటి అశోక్ కృపావరం దంపతుల కుమారుడు గారపాటి పవన్ బీహార్లో నైపర్ ఇన్స్టిట్యూట్ కళాశాలలో ఫార్మా పిహెచ్డి పూర్తి చేసి శుక్రవారం డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా పవన్ తల్లిదండ్రులు కృపావరం అశోక్ కుమారుడు డాక్టరేట్ అందుకోవడంతో పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఐ నాయకులు యర్ర బాబు, దొండపాఇ రమేష్, యామాల గోపాలరావుతో పాటు పలువురు పవన్ను అభినందించారు.

# క్రీడలతో మానసికోల్లాసం





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** క్రీడలు మానస కులపాటు శారీరత్వం స్నేహభావాన్ని పెంపొందిస్తాయని స్థానిక ఎస్ ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. బచ్చోడు గ్రామంలో మండల స్థాయి బిపిఎల్ 3 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై రిబ్బన్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులతో ఎస్ఐ కూచిపూడి జగదీష్ కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. అనంతరం ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది రామ సహాయం అరవింద రెడ్డి క్రీడ నిర్వాహకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు





**-ఆర్థిక, ఇతర సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం**
**-తీరు మారకుంటే ఆందోళన తప్పదు**
**-ఎస్‌జిపిఏటి అధ్యక్షులు రాజేంద్రబాబు**
**-క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ**



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమస్యల సుడిగుండంలో పడి కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు తెలిపారు. ప్రభుత్వానికి పలు దఫాలుగా పెన్షనర్ల సమస్య గురించి వివరించినా ఈ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డేను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షనర్ల పట్ల వివక్ష ప్రదర్శించిందని పెన్షనర్లకు మద్దతుగా నిలుస్తుందని ఆశించిన ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణిని అవలంభిస్తుందని ఆయన తెలిపారు. డిఏలు, పిఆర్‌సి విషయంలో ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించలేదన్నారు. పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం దృష్ట్యా డిఏలు, పిఆర్‌సి విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. రూ. 398 వేతనంతో పనిచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్నింటికి మించి హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరిస్తుందన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించడానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఏడాది గడిచినా హామీని అమలు చేయడం లేదన్నారు. నగదు రహిత వైద్యం అమలు చేయకపోవడంతో చాలా మంది పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందుల్లో సరైన వైద్య సాయం పొందలేక ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ రియంబర్స్‌మెంట్ కోసం పెన్షనర్లు దరఖాస్తు చేసుకుంటే ఏడాది కాలం గడిచినా బిల్లులు మంజూరు కావడం లేదని ఆయన తెలిపారు. పెన్షనర్లు కొంత మంది మెడికల్ రియంబర్స్‌మెంట్ రాక ముందే మరణించిన ఘటనలు కూడా ఉండడం శోచనీయమన్నారు. తక్షణం నగదు రహిత వైద్యం డిఏ, పిఆర్‌సి, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల విషయంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని రాజేంద్రబాబు హెచ్చరించారు. ఇటీవల పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక మొత్తం నెలలు గడిచినా అందడం లేదని మేము పొదుపు చేసిన నగదు, ప్రభుత్వం ఇవ్వాల్సిన నగదు మాకు ఇచ్చేందుకు జాప్యమెందుకని దీనిపై త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

**డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ...**

పెన్షనర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ట్రెజరీ అధికారి ఎస్‌విఎస్ నర్సింహం, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 40 మంది రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి యాదయ్య, జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, సహా అధ్యక్షులు కె. కృష్ణమూర్తి, భాస్కరాచారి, ఆర్థిక కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, సంఘం బాధ్యులు గుర్రాల శ్రీనివాసరావు, బెల్లం రాధాకృష్ణమూర్తి, ఊడుగు వెంకటేశ్వర్లు, మేరీ ఏసుపాదం, అంజలి, లక్ష్మి సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టుసాధిస్తేనే అవకాశాలు




**కలెక్టర్ మిజమ్మిల్ ఖాన్**

**ప్రజాపక్షం/కొణిజర్ల :** విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టుసాధిస్తేనే ప్రపంచంలో లభించే అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం కొణిజర్ల జల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో లాంగ్వేజ్ టీచర్స్ అషోషియేషన్ సెక్టార్ జరిగిన మండలస్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో వక్తృత్వ నైపుణ్యాలను స్వయంగా విని, పరిశీలించి విద్యార్థులకు ఆంగ్లభాషపై ఉన్న పట్టును చూసి వారిని అభినందించారు. విద్యార్థులతో సుమారు అరగంటసేపు వారిపతో గడిపి ఆంగ్ల సంభాషణలను దగ్గరుండి చేయించి వారికి సలహాలు సూచనలు అందించారు. వారి భాషా సామర్థ్యాలను మెచ్చుకున్నారు. రాబోయే 6 నెలల కాలంలో అందరూ పాఠశాల తరగతి గదిలో, బయటకూడా ఆంగ్లంలో సంభాషణలు చేసేలా విద్యార్థులతో మాట తీసుకున్నారు. చివరివరకు చాలా ఓపికగా ఉండి విజేతలకు ప్రశంసా పత్రాలు అందిస్తూ విద్యార్థులను మెచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఈఎల్‌టిఏ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఇ సోమశేఖరశర్మ, మండల విద్యాశాఖాధికారి డి అబ్రహం, జగదీష్ , రవికుమార్, భాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీదేవి, కొండబోలు రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరెడ్డి, భాగ్యలక్ష్మి , శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన డ్రైవర్స్ యూనియన్ నిరవధిక సమ్మె




**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలంలో లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదురుగా నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. నిత్యావసర ధరలకనుగుణంగా లారీ డ్రైవర్లకు కనీసం వేతనం ఇవ్వాలని, కనీసం డ్రైవర్‌కి రూ.100 దానికి ఆరుశాతం కమీషన్ ఇవ్వాలని తదితర న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రామల జయరాజు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**ప్రజాపక్షం/ మధిర :** సావిత్రాభాయిపూలే మహిళా దినోత్సవం సందర్భంగా మధిర పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని మడుపల్లి పాఠశాలల్లో హెచ్‌ఎం తోట నర్సింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రభాయిపూలే 19శతాబ్దంలో మహిళా సాధికారిత కోసం, మహిళా విద్యను వ్యాప్తి చేయడానికి ఎంతగానో కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల పూసలపాడు గడ3గ్రామంలో 100 సంవత్సరాల సిపిఐ సంబరాల నేపద్యంలో సిపిఐ నీనియర్ నాయకులు సిపిఐ గ్రామ కార్యదర్శి తుమ్మల సుందరరామయ్యను, సీనియర్ సిపిఐ నాయకులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సిపిఐ జాతీయ నాయకులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సీనియర్ నాయకులకు వంద సంవత్సరాల సిపిఐ ప్రస్తావన మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ ఎంతో మందికి అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడిందని, ఎందరో మహానుభావుల స్ఫూర్తితో ఆశయాలతో పార్టీ ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శిగారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, కొండా రామకృష్ణ,మూట కొండ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినికి సన్మానం



**ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్:** భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎన్‌ఎఫ్‌డబ్ల్యూ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించడం జరిగింది. ఇదే రోజు మహిళా ఉపాధ్యాయుల రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషకరమని, ఈ సందర్భంగా సెయింట్ మేరీ స్కూల్ ఉపాధ్యాయురాలు శీలం వేలంగని కమలని వారి స్వగృహం నందు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, షేక్ షాహిన్, మద్దెల విజయలక్ష్మి , షమీమ్, కైరున్నిసా,లతశ్రీ, వాహిని తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** లక్ష్మీ దేవిపల్లి మండలం త్రివేణి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రాబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈస oదర్భంగా పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. మహిళా ఉపాధ్యాయుల ఎనలేని సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి, విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సిఈవో మురళికృష్ణ, ప్రిన్సిపాల్ వై.వి.సురేష్, శ్రీనివాససింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను పెద్ద కోరుకొండి కృష్ణమూర్తి, చిన్న కోరుకొండి రమణయ్య పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల కమిటీ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా . ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రాయల నాగేశ్వరరావు, కె విజయకుమార్, అమర్నపూడి చక్రవర్తి, రాంబాబు లతో పాటు మహిళా ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

## దుప్పట్ల పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైరా మాటూరుపేటకు చెందిన 20 మంది వృద్దులకు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ బాలయ్య సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ప్రెసిడెంట్ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## యామాల గోపాలరావుకు పరామర్శ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన వార్త తెలుసుకున్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, గొల్లపూడి గ్రామంలో ఉన్న గోపాలరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్, మ్టిపల్లి రాఘవరావు, కొండా రామకృష్ణ, మూట కొండ ఉన్నారు.